


అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ చేత

# దేవాలయము యొక్క దీవెనలు

మనము దేవాలయమునకు హాజరైనప్పుడు, ఆత్మీయత యొక్క పరిమాణము మరియు సమాధానము యొక్క భావన మనకు కలుగుతాయి.

నా ప్రియమైన సహోదర, సహోదరిలారా, లోకము యొక్క రక్షకునివైపు మన ఆలోచనలు మరలినప్పుడు, ఈ అందమైన ఈస్టరు ఉదయమున మీతో ఉన్నందుకు నేను ఎంతగా కృతజ్ఞత కలిగియున్నాను. మీలో ప్రతిఒక్కరికి నా ప్రేమను మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను మరియు మన పరలోక తండ్రి నా మాటలు ప్రేరేపించమని ప్రార్థిస్తున్నాను.

నేను సంఘ అధ్యక్షునిగా ఆమోదించబడినప్పటినుండి ఏడు సంవత్సరాలను ఈ సమావేశము గుర్తించును. అవి తీరికలేని సంవత్సరాలు, కేవలము కొన్ని సవాళ్ళతో నింపబడినవి కానీ లెక్కలేని దీవెనలతో కూడ నింపబడినవి. ఈ మిక్కిలి ఆనందించు, పరిశుద్ధ దీవెనల మధ్య దేవాలయములను అంకితమిచ్చుట మరియు తిరిగి అంకితమిచ్చుట నా అవకాశముగా ఉన్నది.

ఇటీవల, గత నవంబరు అందమైన ఫినెక్స్ ఆరిజోనా దేవాలయమును సమర్పించుట నా విశేషావకాశము. అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్, ఎల్డర్ డాల్లిన్ హెచ్. ఓక్స్, ఎల్డర్ రిచర్డ్ జె. మేనిస్, మరియు ఎల్డర్ లిన్ జి. రాబిన్స్ నాతో చేరారు. సమర్పణకు ముందు సాయంత్రము, దేవాలయ జిల్లా నుండి దాదాపు 4,000 పైగా మన యువత అద్భుతమైన సంప్రదాయ వేడుక అందముగా నిర్వహించారు. తరువాత రోజు మూడు పరిశుద్ధమైన మరియు ప్రేరేపించబడిన భాగములలో దేవాలయము అంకితమివ్వబడింది.

దేవాలయముల నిర్మాణము సంఘము అభివృద్ధి యొక్క చాలా స్పష్టమైన సూచన. మనము ప్రస్తుతము 5 పునర్మించిన మరియు నిర్మాణములో ఉన్న 13తో, ప్రపంచవ్యాప్తంగా 144 పని చేయుచున్న దేవాలయములను మనము కలిగియున్నాము. అదనముగా, ఇదివరకు ప్రకటించబడిన 13 దేవాలయములు నిర్మాణము ప్రారంభము కాకముందు వేర్వేరు దశల సిద్ధపాటును కలిగియున్నవి. ఈ సంవత్సరము మేము రెండు దేవాలయములను తిరిగి అంకితమిచ్చుటకు మరియు పూర్తి చేయుటకు ప్రణాళిక చేయబడిన ఐదు క్రొత్త దేవాలయములను అంకితమిచ్చుటకు ఎదురుచూస్తున్నాము.

గత రెండు సంవత్సరాలుగా, ఇదివరకు ప్రకటించబడిన దేవాలయములను పూర్తి చేయుటపై మన ప్రయత్నాలు కేంద్రీకరించినప్పుడు, అదనపు దేవాలయము కొరకు నిలుపుదల ప్రణాళికలను మేము చేసాము. అయినప్పటికిని, ఈ ఉదయము, మూడు క్రొత్త దేవాలయములను ప్రకటించుటకు నేను చాలా సంతోషిస్తున్నాను, అవి క్రింది ప్రదేశాలలో నిర్మించబడతాయి: అబిడ్జాన్, ఐవరీకోస్ట్; పోర్ట్-ఆవ్-ప్రిన్స్, హైటీ; మరియు బాంకాక్, థాయ్‌లాండ్. ఈ ప్రదేశాలలో, ప్రపంచమంతటా దేవాలయములు కనుగొనబడిన చోట, మన విశ్వాసులైన సభ్యుల కొరకు ఎటువంటి అద్భుతమైన దీవెనలు దాచబడియున్నవి.

అదనపు దేవాలయముల కొరకు ప్రదేశముల అవసరాలను తీర్మానించుట

మరియు కనుగొను ప్రక్రియ కొనసాగుచున్నది, ఏలయనగా అనేక మంది సభ్యులు సమయము మరియు వనరులను గొప్ప త్యాగములు చేయకుండా దేవాలయమునకు హాజరగు అవకాశమును సాధ్యమైనంతగా కలిగియుండాలని మేము కోరుచున్నాము. గతములో మేము చేసినట్లుగా, దీని గురించి నిర్ణయాలు చేయబడినప్పుడు, మేము మీకు తెలియజేస్తాము.

దేవాలయములను గూర్చి నేను ఆలోచించినప్పుడు, అక్కడ మనము పొందు అనేక దీవెనలవైపు నా ఆలోచనలు మరలుతాయి. దేవాలయపు ద్వారములు గుండా మనము ప్రవేశించినప్పుడు, మనము లోకము యొక్క అంతరాయములు మరియు కలవరమును మన వెనుక వదిలివేస్తాము. ఈ పరిశుద్ధ మందిరములోపల, మనము అందమును మరియు క్రమమును కనుగొంటాము. అక్కడ మన ఆత్మలకు విశ్రాంతి ఉన్నది మరియు మన జీవితాల చింతలనుండి ఉపశమనం ఉన్నది.

మనము దేవాలయమునకు హాజరైనప్పుడు, మనకు వచ్చు ఆత్మీయత యొక్క పరిమాణము మరియు సమాధానము యొక్క భావన మానవ హృదయమునకు రాగల ఏ ఇతర భావనను అధిగమించును. ఆయన ఇలా చెప్పినప్పుడు రక్షకుని యొక్క మాటల నిజమైన అర్థమును మనము గట్టిగా పట్టుకొంటాము: "శాంతి మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను. . . . మీ హృదయమును కలవరపడనియ్యకుడి; వెరవనియ్యకుడి."[1]

అటువంటి సమాధానము, ఇబ్బంది పడిన హృదయాలు, దుఃఖముతో భారమైన హృదయాలు, కలవరపడు హృదయాలు, సహాయము కొరకు వేడుకొను హృదయాలు — ఏ హృదయమునైనా అంతటా అవరించగలదు.

సహాయము కొరకు వేడుకొను హృదయముతో దేవాలయమునకు హాజరైన ఒక యువకుని గురించి నేను ఈమధ్య ప్రత్యక్షంగా తెలుసుకొన్నాను. అనేక నెలలక్రితం, అతడు దక్షిణ అమెరికాలో ఒక మిషను సేవ చేయుటకు తన పిలుపును పొందాడు. అయినప్పటికిని, అతని వీసా చాలాకాలము ఆలస్యమైంది కనుక అతడు అమెరికాలో ఒక మిషనుకు తిరిగి నియమించబడ్డాడు. తనకు ముందుగా వచ్చిన పిలుపు ప్రదేశములో తాను సేవ చేయలేకపోయినందుకు అతడు నిరాశ చెందినప్పటికిని, తన సామర్ధ్యము మేరకు సేవ చేయుటకు తీర్మానించుకొని తన క్రొత్త నియామకములో కష్టపడి పనిచేసాడు. అయినప్పటికిని సువార్త పంచుకొనుట కంటె మంచి సమయము కలిగియుండుటకు ఎక్కువ ఆసక్తి కలిగియున్నట్లుగా అతనికి కనబడిన మిషనరీలతో అతనికి కలిగిన ప్రతికూల అనుభవాల వలన, అతడు నిరాశ చెందాడు.

కొన్ని నెలల తరువాత ఈ యువకుడు చాలా తీవ్రమైన ఆరోగ్య సమస్యతో బాధపడ్డాడు అది అతడిని పాక్షికంగా స్తంభింపజేసింది, మరియు అతడు వైద్య సెలవుపై ఇంటికి పంపబడ్డాడు.

కొన్ని నెలల తరువాత, యువకుడు పూర్తిగా స్వస్థపరచబడ్డాడు, మరియు అతని పక్షవాతము అదృశ్యమైంది. అతడు మిషనరీగా మరలా సేవ చేయగలుగుతాడని అతడు తెలియజేయబడ్డాడు, ఆ దీవెన కొరకు అతడు ప్రతీరోజు ప్రార్థించాడు. అతడు వదిలిన అదే మిషనుకు అతడు తిరిగి వెళతాడన్నది మాత్రమే నిరాశ కలిగించే వార్త, అక్కడ కొందరు మిషనరీలు వారు ఉండాల్సిన దానికంటె తక్కువగా ఉన్నారని భావించాడు.

మిషనరీగా మంచి అనుభవము కలిగియుండుటకు ఆదరణ మరియు నిర్ధారణను కోరుతూ అతడు దేవాలయమునకు వచ్చాడు. ఈ దేవాలయ సందర్శన తమ కుమారునికి అవసరమైన సహాయము ఇస్తుందని అతని తల్లిదండ్రులు కూడ ప్రార్థన చేసారు.

సమావేశము తరువాత యువకుడు సిలెస్టియల్ గదిలో ప్రవేశించినప్పుడు, అతడు కుర్చీలో కూర్చొని తన పరలోక తండ్రి నుండి నడిపింపు కొరకు ప్రార్థించుట ప్రారంభించాడు.

తరువాత కాసేపటికి సిలెస్టియల్ గదిలో ప్రవేశించిన మరొకరు లాండాన్ అను పేరుగల ఒక యువకుడు. అతడు గదిలోనికి ప్రవేశించినప్పుడు, కుర్చీలో కూర్చొని, కళ్ళు మూసుకొని స్పష్టముగా ప్రార్థన చేస్తున్న యువకునివైపు వెంటనే అతని చూపు ఆకర్షించబడింది. ఆ యువకునితో మాట్లాడాలని స్పష్టమైన ప్రేరేపణను లాండాన్ పొందాడు. అంతరాయము కలిగించుటకు సందేహించి, అయినను, వేచియుండుటకు అతడు నిర్ణయించాడు. మరికొన్ని నిముషాలు గడిచాయి మరియు ఆ యువకుడు ఇంకా ప్రార్థిస్తున్నాడు, ప్రేరేపణను ఇక వాయిదా వేయలేడని లాండాన్ ఎరుగును. అతడు యువకుని సమీపించి అతని భుజముపై నెమ్మదిగా చేయివేసాడు. ఆ యువకుడు కళ్ళు తెరిచాడు, అతడు ఆటంకపరచబడినందుకు ఉలిక్కిపడ్డాడు. "ఎందుకో నాకు స్పష్టముగా తెలియనప్పటికిని, నీతో

మాట్లాడాల్సిన అవసరము ఉన్నదని నేను ముద్రవేయబడ్డాను," అని లాండాన్ నెమ్మదిగా చెప్పాడు.

వారు సంభాషించుట మొదలుపెట్టినప్పుడు, యువకుడు తన పరిస్థితులను వివరిస్తూ, మరియు తన మిషను గురించి కొంత ఆదరణ మరియు ప్రోత్సాహమును పొందుటకు తన కోరికతో ముగిస్తూ, తన హృదయాన్ని లాండాన్‌కు క్రుమ్మరించాడు. ఒక సంవత్సరము క్రితము విజయవంతమైన మిషనునుండి తిరిగి వచ్చిన లాండాన్, తన స్వంత మిషను అనుభవాలు, సవాళ్ళు, మరియు అతడు ఎదుర్కొన్న ఆందోళనలు, సహాయము కొరకు ప్రభువువైపు అతడు తిరిగిన విధానము మరియు తాను పొందిన దీవెనలను గూర్చి అతడు చెప్పాడు. అతని మాటలు ఓదార్చాయి మరియు అభయమిచ్చాయి, మరియు అతని మిషను కొరకు ఉత్సాహము ప్రభావితం చేసేదిగా ఉన్నది. చివరకు, అతని భయములు తగ్గినప్పుడు, ఆ యువకునికి సమాధాన భావన కలిగింది. తన ప్రార్థన జవాబివ్వబడిందని అతడు గ్రహించినప్పుడు అతడు లోతైన కృతజ్ఞతను భావించాడు.

ఈ ఇద్దరు యువకులు కలిసి ప్రార్థన చేసారు, మరియు తరువాత లాండాన్ వెళ్ళుటకు సిద్ధపడ్డాడు, తనకు వచ్చిన ప్రేరేపణను తాను విన్నందుకు సంతోషించాడు. వెళ్ళిపోవుటకు అతడు నిలబడినప్పుడు, "నీవు నీ మిషను ఎక్కడ సేవ చేసావు?" ఆ యువకుడు లాండాన్ అడిగాడు. అప్పటివరకు, వారిలో ఎవరూ అతడు సేవ చేసిన మిషను పేరు చెప్పుకోలేదు. లాండాన్ తన మిషను పేరు చెప్పినప్పుడు, ఆ యువకుని కళ్ళలో కన్నీళ్ళు నిండాయి. ఈ యువకుడు తిరిగి వెళ్ళే అదే మిషనుకు లాండాన్ సేవ చేసాడు!

ఇటీవల నాకు వ్రాసిన లేఖలో, తనతో ఆ యువకుని వీడ్కోలు మాటలను లాండాన్ నాతో పంచుకొన్నాడు: "పరలోక తండ్రి నన్ను దీవిస్తారని నాకు విశ్వాసమున్నది, కాని నా స్వంత మిషనులో సేవ చేసిన ఒకరిని నాకు సహాయపడుటకు ఆయన పంపుతారని నేను ఎన్నడూ ఉహించలేదు."[2] మనఃపూర్వకమైన హృదయముతో చేసిన వినయముగల ప్రార్థన ఆలకించబడింది మరియు జవాబివ్వబడింది.

నా ప్రియమైన సహోదర, సహోదరిలారా, మన జీవితాలలో మనకు శోధనలు కలుగుతాయి; మనకు శ్రమలు మరియు సవాళ్ళు కలుగుతాయి. మనము దేవాలయమునకు వెళ్ళినప్పుడు, అక్కడ మనము చేసిన నిబంధనలను మనము గుర్తుంచుకొన్నప్పుడు, మనము ఆ శోధనలు సరిగా జయించగలుగుతాము మరియు మన శ్రమలు భరించగలుగుతాము. దేవాలయములో మనము సమాధానము కనుగొనగలము.

దేవాలయము యొక్క దీవెనలు ప్రశస్తమైనవి. నా జీవితములో ప్రతీదినము నేను కృతజ్ఞతగల కలిగియుండు ఒకటి, మేము పరిశుద్ధ పీఠము వద్ద మోకరించి, సమస్త నిత్యత్వము కొరకు మమ్మల్ని కలిసి బంధింపచేయు నిబంధనలను చేసినప్పుడు నా ప్రియమైన భార్య ఫ్రాన్సిస్, మరియు నేను పొందినది. ఆమె మరియు నేను మరలా కలిసియుంటామనే జ్ఞానమునుండి నేను పొందిన సమాధానము మరియు ఆదరణ కంటె ఎక్కువ ప్రశస్తమైన దీవెన ఏదీ లేదు.

మనము దేవాలయ ఆరాధన ఆత్మ కలిగియుండునట్లు, మనము ఆయన ఆజ్ఞలకు విధేయత కలిగియుండునట్లు, మరియు మన ప్రభువును, రక్షకుడైన యేసు క్రీస్తు యొక్క అడుగులను మనము వెంబడించునట్లు, మన పరలోక తండ్రి మనల్ని దీవించును గాక. ఆయన మన విమోచకుడని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. ఆయన దేవుని యొక్క కుమారుడు. ఆ మొదటి ఈస్టరు ఉదయమున సమాధి నుండి లేచి వచ్చినది ఆయనే. ఈ అందమైన దినమున, ఆ చిరస్మరణీయమైన సంఘటనను మనము జరుపుకొన్నప్పుడు, మన కొరకు ఆయన గొప్ప, అద్భుతమైన వరముల కొరకు కృతజ్ఞతగల ప్రార్థనలను మనము చేద్దాము. ఇది ఈవిధంగా ఉండాలని, ఆయన పరిశుద్ధ నామములో నేను ప్రార్థన చేస్తున్నాను, ఆమేన్.

**వివరణలు**

1. యోహాను 14:27.
2. Correspondence in the possession of Thomas S. Monson.

# మన కాలము కొరకు బోధనలు

మే 2015 నుండి అక్టోబరు 2015 వరకు నాలగవ ఆదివారమున మెల్కీసెదకు మరియు ఉపశమన సమాజపు పాఠములు ఏప్రిల్ 2015 సర్వసభ్య సమావేశములో ఇవ్వబడిన ప్రసంగాలలో ఒకటి లేక ఎక్కువ నుండి సిద్ధపరచబడవలెను. అక్టోబరులో, ప్రసంగాలు 2015 ఏప్రిల్ లేక 2015 అక్టోబరు సర్వసభ్య సమావేశము నుండి ఎంపిక చేయబడవచ్చును. తమ ప్రాంతాలలో ఏ ప్రసంగాలు ఉపయోగించబడాలో స్టేకు మరియు జిల్లా అధ్యక్షులు ఎంపిక చేయాలి, లేక బిషప్పులు మరియు బ్రాంచి అధ్యక్షులకు ఈ బాధ్యతను వారు అప్పగించవచ్చు.

వద్ద ప్రసంగాలు అనేక భాషలలో లభ్యమౌతాయి,

© 2015 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14.
Translation of *First Presidency Message, May 2015* యొక్క అనువాదము. Telugu. 12585 421.